భారత రాజ్యాంగాన్ని గౌరవించడం అందరి బాధ్యత

● అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోనే ఎంతో గొప్పదని, ఇతర దేశాలకు మన దేశ రాజ్యాంగం స్ఫూర్తి దాయకమని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం అనంతరం 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. భారత రాజ్యాంగం అన్న వర్గాల వారికి ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని, ప్రతిఒక్కరూ స్వతంత్ర్య ఫలాలను అనుభవించేందుకు అండగా ఉంటుందని, ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగ మైన భారత రాజ్యాంగం కల్పించిన అన్ని అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రా బాద్ నవంబర్ 26 : భారత రాజ్యాంగానికి 75 ఏండ్లు నిండిన సందర్భంగా అమ్రాబాద్, పదర మండలాల్లో అంబేద్కర్ విగ్ర హాల వద్ద వివిధ సంఘాల నాయకులు, ప్రజలు మంగళవారం ఆయనను స్మరించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు గోలి శ్రీనివాసులు, హ్యామ ఫ్లైట్స్ కౌన్సిల్ తెలంగాణ బోర్డు అనిల్‌కుమార్ , శేఖర్, రవి పాల్గొన్నారు.

జెన్‌కోలో రాజ్యాంగ దినోత్సవం

దోమల పెంట, నవంబర్ 26 : మండలంలోని దోమల పెంట, ఈగల పెంట ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జెన్‌కోలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ భూగర్భ జలవి ద్యుత్ కేంద్రం మెయిన్ పవర్ హౌస్, సర్కిల్ ఆఫీస్‌లో ఎస్ఈ ఓఎండ్ఎమ్ ఆదినారాయణ, ఎస్ఈ రవీంద్రకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఈలు శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

బల్మూరు, నవంబర్ 26 : రాజ్యంగా దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగంపై ఉపాధ్యాయులు వివరించి చెప్పారు. కార్య క్రమంలో హెచ్ఎంలు సురేందర్‌రెడ్డి, రాంలాల్ సింగ్, శ్రీనివాస్ ఉన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి: బహుమతులు అందజేస్తున్న జడ్జి శ్రీదేవి

భారత రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయం

చారకొండ, నవంబర్ 26 : భారత రాజ్యాంగం పరిరక్షణ ధర్మ సమాజ్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ జిల్లాప్రధాన కార్యదర్శి నాగార్జున, సెంట్రల్ కమిటీ మెంబర్ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లేశ్, మహేశ్, ఉదయ్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

రాజ్యాంగం ఆమోద దినోత్సవం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 26 : జిల్లా బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగం ఆమోద దినోత్సవాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రప్ర ధాన కార్యదర్శి నాగన్న, జిల్లాఅధ్యక్షుడు రాంచందర్ పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

తాడూరు, నవంబర్ 26 : మండలంలోని అల్లాపూర్ యూపీఎస్ పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, నవంబర్ 26 : మండలంలో రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రాజ్యంగపై వివరించారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ రామకృష్ణయ్య అధికారులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మిదేవి, ఏపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, నవంబర్ 26 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించిన అనంతరం చిత్రలేఖనం పోటీలు నిర్వ హించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరశర్మ, కొండయ్య పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంలో న్యాయవ్యవస్థ కీలకం

కల్వకుర్తి, నవంబర్ 26 : రాజ్యాంగంలో న్యాయవ్యవస్థ కీలక మైనదని సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ యువజన క్రీడలు సర్వీసులు శాఖ సహకారంతో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో శివకుమార్, ప్రిన్సిపాల్ రాంరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు

ఊర్కొండలో..

ఊర్కొండ, నవంబర్ 26 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ శ్రీనువాసులు, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, నవంబర్ 26 : మండలంలోని ముష్టిపల్లిలో రాజ్యాంగ దినోత్సం సందర్భంగా జెడ్పీ పాఠశాలలో కవి రచయిత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వ హించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతయ్య, నరసింహలు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 26 : మండలంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వ హించారు. రాజ్యాంగ పరిరక్షణ తాలుకా కమిటీ అధ్యక్షుడు దేవదాసు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాల వేశారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ రమ్యనాగరాజు, కౌన్సిలర్ నర్సింహరావు, జగదీశ్వరుడు ఆధ్వర్యంలో మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించారు.

ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు

● కలెక్టర్ బదావత్ సంతోష్

మాట్లాడుతున్న తాసీల్దార్ చంద్రశేఖర్

నాగర్‌కర్నూల్, నవంబర్ 26 : ఎన్నికల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం)లు ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల్లో పేపర్ బ్యాలెట్‌విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందని, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీబీ వరాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌ను పరిశీలించి, ఈవీఎం ట్యాంపరింగ్‌పై పిటీషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించిందని తెలిపారు. ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవీఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు. కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందనడం సరైన దృష్టి కోణం కాదని ధర్మాసనం వ్యాఖ్యనించిందన్నారు. ఎన్నికల్లో ఓడి పోయినప్పుడు మాత్రమే ఈవీఎంల విశ్వసనీయతను ప్రశ్నించే అస్థిరతను ఎత్తిచూపిందని తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియను విశ్వసించాలని, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

ఓటింగ్ మెషిన్ల ద్వారా ఎలాంటి అక్రమాలు జరగవు

అచ్చంపేట, నవంబర్ 26 : భారత దేశంలో అమలుజరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల ద్వారా ఓటింగ్ పద్ధతిలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారంలేదని సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించిందని తాసీల్దార్, ఏఈఆర్‌వో చంద్రశేఖర్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాతపద్ధతి పేపర్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరపాలని సుప్రీం కోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని మంగళవారం తిరస్కరించించి తీర్పు వెల్లడించిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పద్ధతిని మరింత ప్రజల్లోకి అవగాహన కల్పించేందుకు ఈ తీర్పు ఉపయోగపడుతుందని తెలిపారు. సమావేశంలో డీటీ కేశవ్, ఆర్ఐ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

● ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి

చౌదర్‌పల్లిలో పంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

వెల్దండ, నవంబర్ 26 : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డిఅన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్‌పల్లిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, నాయకులు సంజీవ్‌కుమార్, తాసీల్దార్ కార్తీక్‌కుమార్ ఉన్నారు.

గిరిజన విద్యార్థిసంఘం నేతల ముందస్తు అరెస్ట్

ముందస్తు అరెస్టు చేసిన గిరిజన సంఘం నేత వంశీనాయక్

అచ్చంపేట టౌన్, నవంబర్ 26 : అచ్చంపేట పట్టణంలో గిరిజన విద్యార్థి సంఘం సభ్యులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం చలో రాజ్‌భవన్ సందర్భంగా ముందస్తు అరెస్టులు చేసినట్లు గిరిజన విద్యార్థి సంఘం నేత కొర్ర వంశీనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంబాడీ రైతులపై వేసిన కేసులను ఉపసంహరించుకోవాలన్నారు. మా భూములు మాకు కావాలని మేము రాజ్‌భవన్ ముట్టడి చేస్తున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

కల్వకుర్తి బస్టాండ్ ఎదుట ధర్నా చేస్తున్న ఆయా సంఘాల నాయకులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 26 : రైతు కార్మికుల సమస్యలను పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మైయ్యాయని, ప్రభుత్వాలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా సంఘాలు, పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ ఎదుట రైతుల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా సంఘాల నాయకులు, రైతులు, పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటకు మద్దతుధర నిబంధనలకు ప్రకారం కాకుండా రైతు పెట్టుబడిని తగ్గించి ధరను నిర్ణయించడం వల్ల రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు కార్మికుల శ్రేయస్సుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీమల్లయ్య, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, కిశోర్, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, రాములు, జగన్, కిరణ్, అశోక్, పెంటయ్య, బీరయ్య తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీలను బలోపేతం చేయడమే లక్ష్యం

● ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

చారకొండ, నవంబర్ 26 : అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు తుర్కలపల్లిలో రూ. 24 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర నూతన భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీలకు ప్రత్యేక నిధులు కేటాయించి అద్దె భవనాలతో కొనసాగుతున్న కేంద్రాలకు సొంత భవనాలు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గురువయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.313 of 2024

Between
SHIRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
Chandrakanti Anjaneyulu Chaitanya and others ... Opponents

NOTICE

To
1. Chandrakanti Anjaneyulu Chaitanya, S/o C.Yerraiah, aged 60 Years, Occ: Pro. Suraksha Specialty Hospital, at Achampet(V&M), Nagarkurnool (D), R/o H.No:9 Srinagar Colony, Opp: Elactic Sub Station, Achampet (V&M), Nagarkurnool (D).
2. A.Praveena, D/o A.Rammaiah,aged.59 years, Occ: Deputy CS RMO, O/o Niloufer Hospital at Red Hills, Hydrabad town, R/o H.No.19-100, Maruthi Nagar, Achampet (V&M), Nagarkurnool (D).
3. Ramaswamy S/o J.Ramaswamy, aged. 55 Years, Occ: Secondary Grade Teacher O/o Primary School, at Thippapur (V), Uppununthala(M), Nagar Kumool (D), R/o H.No.3-60, Vanguroonipally, Laxmapur(BK), Mahabubnagar Dist.
4. S.Srinivasulu, S/o S.Laxmaiah, aged. 49 Years, Occ: Pharmacist Grade-II,O/o Primary Health Center at Uppununthala(V&M), Nagarkurnool (D), R/o H.No. 20-27/2, Teacher Colony, Achampet(V&M), Nagarkurnool (D).
5. A. Ambaiah, S/o A.Chennarayayulu, aged. 46 Years, Occ: Secondary Grade Teacher, O/o Primary School, at Upparipally (V), Uppununthala(M), Nagar Kurnool (D), R/o H.No.4- 23, Vangeshwaram(V), Ambrabad (M), Nagarkurnool(D).
6. V.Madhu,S/o D.Divakar, aged. 37 Years, Occ: Veterinary Assistant Surgeon O/o Primary Veterinary Center, at Peddakothapally(V&M), Nagarkurnool (D), R/o H.No.1- 40, Udimilla, Mahabubnagar Dist.
7. Kumara Chary, S/o C.Buchaiah, aged. 57 years, Occ: Pharmacist Grade-II,O/o Primary Health Center at Balmoor (V&M), Nagarkurnool (D),R/o H.No.19-112/A, Maruthinagar Near Lakhmi Theater, Achampet (V&M), Nagarkurnool (D). ...Opponents 1 to 7

Claim for Recovery of Rs: 15,91,528/- (Rupees Fifteen lakhs Ninety one thousand five hundred twenty eight only only)

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **30-11-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar. Cell No.9000002415

నాణ్యమైన భోజనం అందించాలి

● జిల్లా ఆహార భద్రత అధికారి మనోజ్

అచ్చంపేటలో సరుకులు తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి మనోజ్

అచ్చంపేట, నవంబర్ 26 : ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం నాణ్యతతో అందించాలని జిల్లా ఆహారభద్రత అధికారి మనోజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహారపదార్థాలు తనిఖీ చేశారు. ముడి సరుకుల నాణ్యత చెకింగ్ కోసం ల్యాబ్‌కు పంపించడం కోసం శ్యాంపిల్స్ సేకరించారు. వంటగది పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని ఆదేశించారు. వంటగది వాతావరణం శుభ్రంగా లేక పోతే విద్యార్థులు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగేనీళ్లు, వంటపాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

అమ్రా బాద్, నవంబర్ 26 : విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని ఎంపీడీవో వెంకటయ్య అన్నారు. మంగళవారం జిల్లా అధికారులు ఆదేశాల మేరకు.. మండలంలోని రాయలగండి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజన, వంటశాలలను, స్నాన పుగదులు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలన్నారు. కాగా అదేవిధంగా అన్ని వసతిగృహాలను తాసీల్దార్ శైలేంద్రకుమార్, ఎంపీడీవోలు సందర్శించి వాస్తవికతను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మంజుల, సిబ్బంది, ఈసీ రేణయ్య పాల్గొన్నారు.

మైనారిటీ గురుకులం తనిఖీ

కల్వకుర్తి, నవంబర్ 26 : పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలను మంగళవారం తాసీల్దార్ ఇబ్రహీం తనిఖీ చేశారు. బియ్యం నాణ్యత, వంటగది పరిశుభ్రత, స్టోర్‌రూం, మరుగుదొడ్ల శుభ్రత, గదులను పరిశీలించారు. భోజనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్‌కు చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్‌డీవో వసతి గృహం తనిఖీ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబరు 26 : ఎస్సీ(ఏ) వసతిగృహాన్ని డీఆర్‌డీవో రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు సమీపంలో ఎస్సీ(ఏ) వసతిగృహాన్ని డీఆర్‌డీవో రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వసతిగృహంలోని వంటగదిలో సరుకులను కూరగాయలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచినందుకు వార్డెన్ శ్రీనివాసులును ప్రశంసించారు.

నాగర్‌కర్నూల్‌లో హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న డీఆర్‌డీవో

నాణ్యమైన ఆహారం అందించాలి

అచ్చంపేట టౌన్, నవంబర్ 26 : విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆర్డీవో మాధవి అన్నారు. మంగళవారం పట్టణంలో మైనారిటీ పాఠశాలను ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న పౌష్టికాహారంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న వసతులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట ప్రిన్సిపల్ యాదగిరి, వార్డెన్ కరీం తదితరులు పాల్గొన్నారు.

పత్తిడీసీఎం బోల్తా..

తిమ్మాజిపేట, నవంబర్ 26 : మండలంలోని ఇందిరానగర్ తండా వద్ద మంగళవారం పత్తితో వెళ్తున్న డీసీఎం బోల్త పడింది.స్థానికుల వివరాల మేరకు ఎదిరేపల్లితండా నుంచి పత్తిలోడ్‌తో జడ్చర్ల మార్కెట్‌కు వెళ్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. డీసీఎంలో ఉన్న రైతులు గోగ్యా, మరో మహిళకు గాయాల య్యాయి. గొగ్యాకు తలకు,చేతులకు గాయాలవ్వగాగా,మహిళకు పలు చోట్ల గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. పత్తి మొత్తం రోడ్డుపై పడింది. గాయపడిన వారిని జడ్చర్ల దవాఖానకు తరలించారు. పత్తిని మరో వాహనంలో నింపి మార్కెట్‌కు తరలించారు.

చికిత్సపొందుతూ యువకుడు మృతి

లింగాల, నవంబర్ 26 : మండలంలోని జీలుగుపల్లికి చెందిన పుల్జాల దుర్గాప్రసాద్(20) అనే యువకుడు చికిత్సపొందుతూ మృతిచెందిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పుల్జాల ఎల్లమ్మ, ఎల్లయ్యల కుమారుడు దుర్గాప్రసాద్ ఈనెల 24న ఆదివారం తల్లి మందలించిందని క్షణికావేశంతో పంటచేలకు వేసే పురుగుల మందును తీసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు చికిత్సకోసం నాగర్‌కర్నూల్ ఏరియా దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఘటనకు సంబంధించి మృతుడి తండ్రి ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్దాపూర్‌లో గొర్రెలు చోరీ

వెల్దండ, నవంబర్ 26 : మండలంలోని పెద్దాపూర్‌లో 45 గొర్రెలు అపహరణకు గురైనట్లు బాధితుడు మాసయ్య తెలిపారు. రోజులాగే ఇంటి ముందర ఉన్న గొర్రెలను ఉంచారు. మంగళవారం తెల్లవారు జామున చూసేసరికి గొర్రెలు కనిపించడం లేదని బాధితుడు తెలిపారు. దీనిపై మాసయ్య కుమారుడు శ్రీను పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ధాన్యం తూకంలో మోసం..

● రైస్‌మిల్లు ఎదుట రైతుల ఆందోళన

కోడేరు, నవంబర్ 26 : ధాన్యం తూకంలో మోసానికి పాల్పడగా, బాధిత రైతుతో కలిసి రైతులు ఆందోళన చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. మండలంలోని బాడుగదిన్నెకు చెందిన బాధిత రైతు బైరపోగు బాలరాజు తెలిపిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాడుగదిన్నె శివారులో సుమారు 5 ఎకరాలలో ఏడాది ఖరీఫ్‌లో వరి పంటను సాగు చేశాడు. అయితే మంగళవారం ఉదయం 213 ధాన్యం బస్తాలను తూకం వేయించి కొల్లాపూర్ మండలం సింగోటం సమీపంలో ఉన్న బాలాజీ వాసవీ ఆగ్రోటెక్ రైస్‌మిల్లుకు విక్రయించాడు. మిల్లు వద్దకు వెళ్లిన లారీని తూకం వేయగా 62క్వింటాళ్లు ఉన్నట్లు మిల్లు యజమాని చిట్టీ ఇచ్చాడు. దీంతో కంగుతిన్న రైతు బాలరాజు తాను 213 బస్తాల ధాన్యాన్ని ముందుగానే తూకం వేయగా 85 క్వింటాళ్ల 20కిలోలు వచ్చాయని మీరు ఎలా తూకం వేశారని నిలదీశారు. దీంతో తిరిగి రెండోసారి తూకం చేయగా 85 క్వింటాళ్ల 20 కిలోలు వచ్చింది. దీంతో రైతులను మోసం చేస్తున్నారని గ్రామానికి చెందిన మరి కొంత మంది రైతులను సమీకరించి రైస్ మిల్లు ఎదుట ఆందోళన చేపట్టారు. దీంతో అక్కడే ఉన్న రైస్ మిల్లు యజమాని ఒకరు వచ్చి తూకంలో పొరపాటు జరిగిందని అన్ని సరిచేస్తామని చెప్పారు. అయినా బాధిత రైతుతో పాటు మిగతా రైతులు అంగీకరించకుండా రైస్‌మిల్లు యజమానిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వెళ్లి పోయారు. ఇదిలా వుండగా ఆరుగాలం కష్టించి పడించిన పంటను రైస్‌మిల్ల వద్దకు తీసుకువెళ్తే రైతులను నిలువుదోపిడి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

రైస్‌మిల్లు ఎదుట ఆందోళన చేస్తున్న బాడుగదిన్నె రైతులు

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైస్‌మిల్లులో తూకంలో జరిగిన అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి రైస్‌మిల్లు యజమానిపై చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నల్లమల అడవిలో కారు దగ్ధం

మంటల్లో కాలుతున్న కారు

అచ్చంపేట రూరల్, నవంబర్ 26 : మండలంలోని రంగాపూర్ శివారులో మంగళవారం హైదరాబాద్ –శ్రీశైలం జాతీయ రహదారి కుంచోని మూల ఘాట్ రోడ్డు సమీపంలో ప్రధాన రహదారికి 30 అడుగుల దూరంలో దట్టమైన చెట్ల పొదల్లో అనుమానస్పదంగా కారు దగ్ధమవ్వడం నల్లమలలో కలకలం రేపింది. రహదారిపై ప్రయాణించే వివిధ రకాల వాహనదారులు, సంఘటన చూసిన వారు ప్రజలు తమ వాహనాలకు ఆపి సోషల్ మీడియా ద్వారా ఫొటోలు, వీడియోలు తీసి పంపిస్తుండడంతో వైరల్‌గా మారింది. దగ్గరగా పరిశీలించిన వారు తెలిపిన వివరాల ప్రకారం.. కారు మాత్రమే దట్టమైన మంటల్లో దగ్ధమవుతుందని అందులో మనుషులు ఎవ్వరు లేరని తెలిపారు. ఏదైన అనుకొని షార్ట్‌సర్క్యూట్ జరిగిందా లేదా అగ్నిప్రమాదం సంభవించిందా లేకా ఎక్కడినుండో కారును తీసుకువచ్చి పథకం ప్రకారమే కావాలనే దగ్ధం చేశారా అనేది తెలియాల్సి వుంది. ప్రజలు ఘటనపై పలు విధాలుగా చర్చించుకుంటున్నారు.